నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
15 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



## రోగులకు పండ్ల పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో సత్య శోధన ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో లాయర్ మంకెన శివ, దగ్గుమల్లి శ్యాముల్, తిరువీధుల శంకర్ ప్రసాద్ చేతులు మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ లోని అన్ని వార్డులలో ఉన్న రోగులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాడిన సత్య శోధన ఆర్గనైజెషన్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు, లీగల్ సర్వీస్ చేయడానికి ప్రజలకు ఎలా వేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య శోధన ఆర్గనైజెషన్ సభ్యులు రౌతు వేణుగోపాల్, దగ్గుమల్లి శ్యాముల్, కట్టా ఆనంద్, ముత్యాల రామకృష్ణ, తమలపాకుల భాస్కరరావు, గుంటూరు జాన్ సురేష్, గేరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తీర్పును భద్రపరిచిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు -2024 పోలింగ్ ముగియడంతో ఈవీఎం యంత్రాలను అధికారులు స్ట్రాంగ్ రూములకు తరలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్ సెంటర్ కు ఈవీఎం యంత్రాలు సోమవారం రాత్రికి వచ్చాయి. పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఖాజాన్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో వాటిని పరిశీలించి స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన అనంతరం మంగళవారం వాటికి సీల్ వేశారు. ఓట్ల లెక్కింపు వరకు పటిష్ట భద్రత కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆరు నియోజకవర్గాల ఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొగాకు బోర్డ్ వేలం కేంద్రాన్ని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, వైస్ చైర్మన్ గుత్తా వాసు బాబు సందర్శించారు. వారితో పాటు ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు కూడా ఉన్నారు. వారు అందరూ ముందుగా వేలం సరళినీ, వివిధ పొగాకు గ్రేడులకు వచ్చిన ధరలను పరిశీలించి రైతులందరితో మాట్లాడారు. రైతులందరు ధరలు మంచిగా ఉన్నందున రైతులందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. వేలానికి అన్ని రకముల గ్రేడ్లను తెచ్చుకోవాలని, అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. మార్కెట్ నడుస్తున్న ప్రకారం బేల్స్‌ను తేచ్చుకోవాలని, సాఫ్ట్/హీట్/ఎన్‌టిఆర్యం/గ్రేడ్ మిక్స్ లేకుండా బేల్స్‌ను తెచ్చుకోవాలని కోరారు. అలాగే కంపెనీ బయర్లతో మాట్లాడి అన్ని రకాల గ్రేడ్లను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళవారం పొగాకు వేలం కేంద్రానికి బేళ్లు తీసుకువచ్చిన గొర్లమిట్ట, మట్టిపాడు, మల్లవరప్పాడు, శివపురం గ్రామస్తులు, రైతు నాయకులు, బోర్డు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టానికి తగిన ఫలితం ఖాయం

- జూన్ 4న విజయోత్సవ సభ జరుపుకుందాం
- కష్టపడిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం
- టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: గత 5 ఏళ్ల నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న కార్యకర్తల కష్టానికి తగిన గుర్తింపు ఈ ఎన్నికల ద్వారా లభించిందని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో మంగళవారం స్థానిక అమరావతి గ్రౌండ్ టీడిపి నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసింది. ఈ సంధర్భంగా తనను కలిసేందుకు వచ్చిన టీడీపి నాయకులు, కార్యకర్తలను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కలుస్తూ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపి విజయానికి కష్టపడిన ప్రతి ఒక్కరికీ పాదభివందనాలు తెలియజేశారు. ప్రతి కార్యకర్త తనే ఎమ్మెల్యేగా పోటీ చేసినట్లుగా భావించి కష్టపడి పని చేయడం నా జన్మ ధన్యం అయిందన్నారు. కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట...2019లో వైసీపీ గాలిలో ఓడిపోవడం జరిగిందని తెలిపారు. ఈ 5 ఏళ్ళగా ఆ కసిని నాయకులు, కార్యకర్తలు చూపించి తీరు అభినందనీయం అన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, రాత్రి అయినా కూడా ఓటు వేసేందుకు బారులు తీరి ఓటు వేసిన ప్రజలకు, ఎక్కడ ఉన్నా తరలివచ్చి ఓటు వేసిన వారికి రుణపడి ఉంటానని తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధిస్తున్నామని జూన్ 4న విజయోత్సవ సభను జరుపుకుందామని చెప్పారు. విజయోత్సవ సభను తలపించేలా తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, బొమ్మనబోయిన వెంగయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, బేరి పుల్లారెడ్డి, వివిఆర్ మనో హర రావు, తిరుపాలు, బాలబాబు, ఐవి నారాయణ, కె.సురేష్, కాసుల శ్రీరాములు, అచ్చాల రవి, యడవల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ ముగిసిందని, ఈవీఎం బాక్స్ లను, ఎన్నికల సామగ్రిని, పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులను సాయుధ బలగాల ఎస్కార్ట్ తో బాపట్ల పట్టణంలోని బి.ఇ.సి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎక్స్ ఆర్మీ ఉద్యోగులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, కేంద్ర సాయుధ బలగాలు, తమిళనాడు పోలీసులు అందరూ సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించడం వలన జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చోటుచేసుకున్న ప్రదేశాలకు 5 నిమిషాల వ్యవధిలో పోలీస్ బలగాలు చేరుకుని శాంతిభద్రతలను పరిరక్షించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది వేగంగా స్పందించడానికి, సమర్థవంతంగా శాంతి భద్రతలను పరిరక్షించడానికి సమర్థ్ మొబైల్ యాప్ ఎంతగానో దోహదపడిందన్నారు. జిల్లాలో కొన్ని ప్రదేశాలలో వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయని, ఆ ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చెయ్యడం చెయ్యడం జరిగిందన్నారు. గొడవలకు కారణమైన వారిపై, ఘర్షణలో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

## మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ మాతృ మరణాలు నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో జరుగుతున్న వివాహాలను అరికట్టాలని ప్రతి గర్భిణీ స్త్రీ కి తప్పనిసరిగా నాలుగు సార్లు వైద్యాధికారిచే వైద్య పరీక్షలు చేయించాలని ఎనీమియాను గుర్తించినట్లయితే వారిని తప్పనిసరిగా హాయ్ రిస్కు కింద రిజిస్ట్రేషన్ చేయాలని బర్త్ ప్లాన్ రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసి వారికి అవసరమైన ట్రాన్స్పోర్ట్ అందే విధంగా చూడాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డి ఐ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఎన్ సి డి, ఆర్ బి ఎస్ కే ఎం సౌజన్య, డిపి ఎం ఓ డా. రోహిణి రత్నశ్రీ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శేషు కుమార్, డిపిఓ ప్రేమ పావని, మాతృ మరణాల కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ హనుమాన్, గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, పీహెచ్సీ వైద్యాధికారులు సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## మొదటి ఓటు నమోదు చేసిన ఓటర్లకు అభినందనలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా పాల్గొని ఓట్లు వేసిన యువతరానికి జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఊరురా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అభినందనలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక యువజన కమిటీ ఆధ్వర్యంలో బేతపూడిలో జరిగిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశం భవిష్యత్తు యువతరం, విద్యార్థులపై ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల అనుభవాలతో ఉన్నత భారత్ ఉత్తమ ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం కావాలన్నారు. అందుకు యువతరం, విద్యార్థుల్లో రాజ్యాంగ మౌలిక లక్షణాలతో , సామాజిక శాస్త్రాలు అవగాహన పెరగాలని వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఈవీఎంలో దాచి పెట్టబడి ఉన్న భారతదేశం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు. ఓట్ల పండగ అయిపోగానే అంతా అయిపోలేదు గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆగిపోయింది విభజన హామీలు అమలు కావాలని ఆయన కోరారు. ఈ అవగాహన సమావేశంలో సాయి కృష్ణారెడ్డి, శివమణి, వేణు, లోకేష్ ,నాయుడు రవి , శంకర్ , శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో వ్యక్తి దారుణ హత్య

- మొండెం నుంచి తల నరికి తీసుకుని వెళ్లిన నిందితులు
- మృతునితో పాటు మద్యం సేవించిన వ్యక్తులు
- ఎన్నికల ముగిసిన తర్వాత హత్య జరగడంతో ఉల్లిక్కిపడ్డ నియోజకవర్గం



రేపల్లె, మేజర్‌న్యూస్: పాత కక్షలు నేపద్యంలో వ్యక్తిని ను దారుణంగా హత్య చేసి తల నరికి తీసుకెళ్లిన సంఘటన మంగళవారం సాయంత్రం పట్టణంలో 18 వ వార్డు సమీపంలో గల జగనన్న కాలనీ వద్ద చోటుచేసుకుంది పోలీసులు కథనం ప్రకారం రేపల్లె మండలం గుడ్డికాయలంక గ్రామానికి చెందిన యరగళ్ల సుబ్బారావు (42)) సంవత్సరాలు అనే వ్యక్తిని రేపల్లె పట్టణంలోని 18 వ వార్డు జగనన్న కాలనీలో పక్కన ఉన్న ప్రైవేటు వెంచర్లు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి మృతుడి తల నరికి తీసుకుని వెళ్లిన సంఘటన జరిగిందని పట్టణ సీఐ నజీర్ బేగ్ తెలిపారు. మృతునితోపాటు మరికొందరు మద్యం సేవించినట్లు తెలిపారు. మృతుడి పొత్తికడుపు దగ్గర కూడా బలమైన గాయాలు ఉన్నట్లు పోలీ సులు గుర్తించారు. తలతోపాటు మృతుని మర్మంగాలు కూడా కోసి తీసుకు వెళ్లారు. సంఘటన జరిగిన స్థలాన్ని రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ సందర్శించి హత్యకు గల కారణాలను సేకరిస్తున్నారు. ఈమెరకు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నజీర్ బేగ్ తెలిపారు.



# విజయవంతంగా ప్రకాశంలో ముగిసిన పోలింగ్

**- రైజ్ కళాశాలకు ఈవిఎంలు తరలింపు**

**- రాజకీయ ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూముకు సీల్**

**- ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా ముగించుకుని ఒంగోలు శివారులోని రైస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈ.వి.ఎం.లను అధికారులు ఇక్కడి సెంట్రలైజ్డ్ స్ట్రాంగ్ రూములలో



భద్రపరిచారు. ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాలలో పోలింగ్ అనంతరం సోమవారం అర్ధరాత్రి ( మంగళవారం తెల్లవారుజామున) పటిష్ట భద్రత మధ్య ఈ.వి.ఎం.లు, ఇతర పోలింగ్ సామాగ్రితో సిబ్బంది ఇక్కడకు చేరారు. అప్పటికే వీరికి మంచి భోజనము, ఇతర సదుపాయాలు కల్పించిన అధికారులు, అనంతరం పోలింగ్ సామాగ్రిని స్వీకరించి, వాటిని చెక్ చేసుకుని, స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ దగ్గరుండి ఈ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. పోలింగ్ అనంతరం సోమవారం తాత్కాలిక స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన దర్శి, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు నియోజక వర్గాల ఈ.వి.ఎం.లు మంగళవారం రైస్ కాలేజీకి చేరాయి. పటిష్ట భద్రత మధ్య ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక కంటైనర్ వాహనాల్లో వచ్చిన వీటిని అప్పటికే సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూములో అధికారులు భద్రపరిచారు. ఈ.వి.ఎంలకు ఏ విధమైన ప్రమాదమూ జరగకుండా స్ట్రాంగ్ రూములలో అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లను చేశారు. అనంతరం రాజకీయ పార్టీల సమక్షంలో స్ట్రాంగ్ రూముల తలుపులకు సీల్ వేశారు. కలెక్టర్, ఎస్పీలతో పాటు జిల్లా ఎన్నికల పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా ఈ ప్రక్రియను పరిశీలించారు. అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఏఎస్.పి నాగేశ్వరరావు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుంచి అనిల్, బీజేపీ నుంచి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ నుంచి రసూల్, బిఎస్‌పి యర్రయ్య, పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపు ప్రతినిధులు, ఇతర అధికారులు ఉన్నారు.



# కవర్తపు శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతిలో మాగుంట

**– ఘననివాళి, కుటుంబ సభ్యులకు పరామర్శ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కీ.శే స్వాతి పైప్స్ అధినేత కవర్తపు శ్రీనివాస రావుకి ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట





శ్రీనివాసులురెడ్డి ఘన నివాళులర్పించారు. నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రథమ వర్ధంతిలో పాల్గొన్నారు. శ్రీనివాసరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాగుంటతో పాటు సినీ నటులు కీ.శే కృష్ణం రాజు సతీమణి శ్యామలా దేవి, తదితరులు ఉన్నారు.

# వైకాపా కార్యకర్తగా ముండ్లమూరు ఎస్ఐ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల ఎస్ఐ ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా వైసీపీ కార్యకర్త లాగ వ్యవహరించరని పలువురు అంటున్నారు. టిడిపికి మంచి పట్టువున్న పోలవరం, శంకరాపురం గ్రామాలలో ఆయన్నే ఇంచార్జ్‌గా ఉండి అధికార పార్టీ నాయకులు కు ఒత్తసు పలుకుతున్నారు. పోలింగ్ బూత్‌లో కనీసం రక్షణ కూడా కల్పించకుండా, ఎవరైనా ఫోన్ చేసిన స్పందన లేదని పలువురు అంటున్నారు. మండలంలోని పులిపాడులో పిఓని, కానిస్టేబుల్‌ను వైకాపా నాయకులు దాడి చేసి గాయ పరిచారు. గ్రామస్థులు మండల ఎన్నికల అధికారి ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ మధు బాబు ఎస్ఐకి ఫోన్ చేసిన స్పందించిన పరిస్థితి లేదు. ముండ్లమూరు ఎస్ఐ ఆంజనేయులు వైకాపా కార్యకర్త వ్యవహరించారాని పలువురు అంటున్నారు.

# గెలుపు తథ్యం..

**– పార్టీ సమీక్షా సమావేశంలో తేల్చిన నేతలు**

**– పోలింగ్ సరళిపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి నాగార్జున**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దేశవ్యాప్తంగా జరిగిన నాల్గోవ విడత సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఎన్నికలు సోమవారం జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లు ఎంతో చైతన్యవంతంతో సుదూర ప్రాంతాల నుంచి కదలివచ్చి తన ఓటు హక్కును వినియోగేంచేలా పార్టీ నాయకత్వం శాయశక్తుల కృషి చేసినందుకు సంతనూతలపాడు వైసీపి అభ్యర్థి, మంత్రి మేరుగ నాగార్జున అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఉదయం వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల, పట్టణ స్థాయి



సమీక్ష సమావేశంలో పోలింగ్ సరళిపై గ్రామ స్థాయి, పట్టణంలోని వార్డుల వారీగా పోలింగ్ సరళి విధానంపై సమీక్షించారు. మండలంలోని బూత్‌ల వారీగా పోలైన ఓట్లు వివరాలు, పార్టీకి అనుకూల వాతావరణాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై నాయకులు, కార్యకర్తలు అందించిన సమాచారం మేరకు మండల, పట్టణ స్థాయిలో మెజార్టీలో కొనసాగుతామని తెలిపారు.గెలుపు తద్యం అని మంత్రి నాగార్జునకు స్థానిక నాయకులు తెలియజేశారు. దీంతో మండలంలోని నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఓటర్లకు ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పోలింగ్ ఏజెంట్లు, బూతుల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**- పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి వైసిపి అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేశారని వీరిని గెలిపించేందుకు భారీగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని గిద్దలూరు వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు.



# వెలుగొండ గురుకుల విద్యార్థికి రెస్లింగ్ పోటీలో స్వర్ణ పతకం

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : వెలుగొండ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఇట్లా శివయ్యకు రాష్ట్రస్థాయి రెస్లింగ్ పోటీల్లో స్వర్ణ పథకం లభించిందని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురుకుల పాఠశాల నుంచి శివయ్యతోపాటు ఆ విష్ణువర్ధన్, మహంత్ లు చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి రెస్లింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. ఇట్లా శివయ్య జాతియ స్థాయిలో ఈ నెలాఖరులో జార?ండ్లో జరిగే రెస్లింగ్ పోటీలో పాల్గొంటారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి శివయ్యను, తర్ఫిదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్ కే ఖాదర్బాషాలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.



# ఎన్డీఏ కూటమి అభ్యర్థి తరుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- బిజెపి నాయకులు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కొరకై



గత నెల రోజులుగా ప్రచారం చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మండుటెండల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్క ఓటరుకు, గిద్దలూరు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు, రాచర్ల కాసులు, నున్న వీర చక్రం, కాకునూరి తిరుపాల రెడ్డి, బాల కోటిరెడ్డి పాల్గొన్నారు.

# ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**– జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి**

పొదిలి,మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎండను,ఉక్కపోతను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చి,గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి టిడిపి జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే టిడిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట,కందుల గెలుపును కాంక్షిస్తూ సుదూర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ తలు తెలియజేశారు.



# చీమకుర్తిలో వైభవంగా హనుమ జయంతి వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తిలో హనుమ జయంతి వేడుకలు



మంగళవారం భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. చీమకుర్తి నుండి పాటిమీదపాలెం వెళ్లే మార్గంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అద్దంకి వైఎస్సార్‌పార్టీ పరిశీలకులు, ఎయంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు గంగిరెడ్డి ఇందిరా సుందరరామిరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లకార్డుంటే ఉచిత ఈఎన్‌టి ఆపరేషన్లు

చీరాల, మేజర్ న్యూస్: శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఉచిత ఈఎన్‌టి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు తెలిపారు. ఒక ప్రకటనలో మంగళవారం ఇందుకు సంబంధించిన వివరాలను తాడివలస దేవరాజు తెలుపుతూ ఈ నెల 16వ తేది గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 5గంటల వరకు స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి ఎంఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని తాడివలస దేవరాజు సూచించారు.



# రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రైలు పట్టాలు దాటుతున్న మహిళను గుర్తు తెలియని రైలు ఢీ కొనడంతో మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. ఈ దుర్ఘటన మంగళవారం వేటపాలెం మండలం నాగవరప్పమ్మ రైల్వే గేటు సమీపంలో చోటుచేసుకుంది. జీఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల మేరకు చీరాల నుంచి ఒంగోలు వైపు వెళుతున్న గుర్తు తెలియని రైలు రైలు పట్టాలు దాటుతున్న మహిళను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న జీఆర్‌పి పోలీసులు సంఘటనా స్థలానికి



మృత దేహాన్ని పరిశీలించగా మృతి చెందిన మహిళకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లభ్యకాలేదని తెలిపారు. ఈ మేరకు జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసి, గుర్తు తెలియన మహిళ మృత దేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మహిళ వివరాలు తెలిస్తే 9440627646ను సంప్రదించాలి.





# జగన్‌పై కసితో పోలింగ్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు

**ఓటమి భయంతోనే దాడులు - వైసిపికి ఇవే చివరి ఎన్నికలు**

**- రాష్ట్రంలో కూటమిదే అధికారం - ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి**

**- క్యాంప్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసిపి పాలనలో దౌర్జన్యాలు దోపిడీ, అరాచకం, అన్యాయం, అక్రమాలతో విసిగి వేసారిన ప్రజలు జగన్‌పై కసితో పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో చెందిన పలు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయా మండలాలకు సంబంధించి పోలింగ్ తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కూటమికి పట్టం కట్టాలని నిర్ణయించారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ తమ గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. రాష్ట్ర బాగు కోసం భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం అభినందనీయం అన్నారు. ఓటమి భయంతో అధికార వైసిపి కుట్రలకు పాల్పడి దాడులు చేసిందన్నారు. అత్యధిక మెజారిటీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అపార అనుభవం, విజనరీ కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన సాగిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభంజనం కొనసాగుతుందన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు అంతిమ తీర్పు కూటమికే ఇచ్చారన్నారు. అభివృద్ధి ప్రజా సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాయకులంతా ఐక్యంగా కష్టపడి పనిచేశారని వారికి అభినందనలు తెలిపారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు.

# 20 వేలతో 'ఉగ్ర' గెలుపు ఖాయం

**- టిడిపి గెలుపు కోసం ఓటు వేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపిన పువ్వాడి, ఏలూరి**

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు ఖాయం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు



ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో భాగంగా నిరంతరం కష్టపడ్డ ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కొరకు కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 20వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, కొండిశెట్టి రమణయ్య, కరీముల్లా, సందాని, యరసింగు ముసలయ్య, షేక్ గౌస్ బాషా, మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, మన్నం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైస్‌ఛైర్మన్‌గా వైయస్ సేవలు మరవలేం

చీరాల, మేజర్ న్యూస్: ఎనిశెట్టి సత్యనారాయణ(వైయస్) పురపాలక సంఘ వైస్ ఛైర్మన్ గా చేసిన సేవలు మరవలేనివని ఎమ్మెల్సీ పోతుల సునీత గుర్తు చేశారు. స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం వైయస్ జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పోతుల సునీత మాట్లాడుతూ వైయస్ కుమారుడు సాయి ప్రసాద్ ఆపోపా తదితర సంస్థలకు విరాళాలు అందజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ బాబురావు, గుర్రం పుల్లారావు, హరిహరరావు, కట్టా రాజ్ వినయ్‌కుమార్, వలివేటి రాధాకృష్ణ, బాలకృష్ణ, చెక్కా కేశవులు వైయస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై అవగాహన

**- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి మేరీ సారా దానమ్మ**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం గిద్దలూరు మండల న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ఆవరణలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ అధ్యక్షతన గిద్దలూరు బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదులకు "మధ్యవర్తిత్వము"(మీడియేషన్)పై మంగళవారం అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ



కార్యక్రమంలో న్యాయమూర్తి మధ్యవర్తిత్వము ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రస్తుత సమాజంలో ఉన్న కేసులను, సమస్యలను పరిష్కరించుకోవటానికి మధ్యవర్తిత్వము ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. కక్షిదారులు తమ కేసులను సున్నితంగా పరిష్కరించుకొనటానికి మధ్యవర్తిత్వ మార్గమును ఎంచుకొని తద్వారా తమ విలువైన సమయమును ఆదా చేసుకోవడమే కాకుండా ఖర్చులను తగ్గించుకోవచ్చని జడ్జి తెలియజేశారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న చిన్న సమస్యలను,వివాదాలను సత్వరమే పరిష్కరించుకొంటానికి, అందరూ కలిసి పోయి ,తిరిగి ప్రశాంత జీవనం కొనసాగించటానికి ఈ మధ్యవర్తిత్వ మార్గము ఎంతో దోహదపడుతుందని న్యాయమూర్తి తెలియజేశారు. కోర్ట్ కేసులలో కూడా 89 సిపిసి ఈ ప్రత్యమ్నాయం తెలియజేస్తుందని జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఉదయగిరి మల్లిఖార్జున, ప్యానల్ న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అమ్మతనానికి మరణం లేదు

**అమ్మ పాట ఆవిష్కరణ సందర్భంగా గాయకుడు నూకతోటి శరత్ బాబు ను అభినందించిన వక్తలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణం లేనిది అమ్మతనమని, సృష్టికి ప్రతి సృష్టి చేసేది మాతృదేవత అని పలువురు వక్తలు కొనియాడారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింహాద్రి జ్యోతిర్మయి వ్రాసిన అమ్మ పాటను గాయకుడు నూక తోటి శరత్ బాబు పాడగా సంగీత దర్శకులు వెస్లీ సంగీత నేపథ్యాన్ని అందజేశారు. ఈ అమ్మ పాటను ఒంగోలు సంతపేటలోని మెడికల్ హాల్ లో ఎల్ఈడి స్క్రీన్ పై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏపిడి జి కాత్యాయని దేవి ఆవిష్కరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులుడాక్టర్ జాలాది మణి బాబు ప్రసంగిస్తూ ఈ సృష్టిలో అమ్మకు మించిన దైవం లేదని, మాతృ దినోత్సవం రోజున అమ్మను గుర్తుంచుకోవటం హాస్యాస్పదమని,ప్రతిరోజు మాతృ దినోత్సవమేనని అన్నారు. మాతృదినోత్సవం రోజున అమ్మకు ప్రేమశుభాకాంక్షలు తెలియజేయడం కాదని, జన్మనిచ్చిన అమ్మను కన్నీరు పెట్టకుండా చూసుకోవడమే నిజమైన మాతృ దినోత్సవము అని పేర్కొన్నారు. నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తెళ్ళ అరుణ మాట్లాడుతూ పదిమంది సంతానాన్ని ఒంటిచేత్తో సాకి ప్రయోజకులు చేసిన అమ్మలను అనాథాశ్రమంలోకి చేర్పిస్తున్న నేటి యువత రేపు తమకు అటువంటి దుస్థితి రాదని చెప్పగలరా అని ప్రశ్నించారు. తల్లిదండ్రులను మర్చిపోతున్న



నేటితరం ఆలోచించాల్సిన అవసరం ఉందని, తమను కంటికి రెప్పగా కాపాడిన తల్లిదండ్రులను ఆకలితో పస్తులు పెట్టకుండా చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు. మాతృ దినోత్సవ రోజు ఒక మంచి పాటను అందజేసిన నిర్వాహకులకు ఆమె అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, కుర్రా ప్రసాద్ బాబు, బొమ్మరిల్లు నిర్వాహకురాలు రాజ్యలక్ష్మి,కొల్లా మధు పద్మ, మారెళ్ల సుబ్బారావు రాజేశ్వరి, కొమ్మి రమణయ్య రాజేశ్వరి, నూక తోటి శరత్ బాబు శ్రీదేవి, కంకణాల ఆంజనేయులు, ఏజే సొల్యూషన్ ప్రియా, రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు శ్రీదేవి, సుజాత, బీరం అరుణ, నాళం నరసమ్మ, సూర్యశ్రీ షెహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని సమీక్షించిన ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ఆరు మండలాల తెదేపా శ్రేణులతో మంగళవారం తెదేపా అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పోలింగ్ సరళిని సమీక్షించారు. సమీక్ష అనంతరం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, తాను భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుండి తెదేపా శ్రేణులు భారీగా పాల్గొన్నారు. తెదేపా శ్రేణులు అశోక్ రెడ్డికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.









సోమవారం అర్ధరాత్రి (మంగళవారం తెల్లవారుజామున) రైస్ ఇంజనీరింగ్ కాలేజీకి వచ్చిన ఈవీఎంలను పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్.
– ఒంగోలు, మేజర్‌న్యూస్

# ఎన్డీయే కూటమి విజయం తథ్యం: మాగుంట

## ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు, కూటమి గెలుపుకోసం శ్రమించిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్త లకు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాలలో ప్రచార కార్యక్రమాలలో మండుటెండలను లెక్కచేయక పాల్గొని విశేష కృషి చేసినందుకు కూటమి శాసనసభ అభ్యర్థులకు, నాయకులకు కార్య కర్తలకు పేరు పేరున నా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను రూపుమాపడానికి నిరంతరం శ్రమించిన మీరు ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయాన్ని కైవసం చేసుకుంటారని ఆశిస్తు



న్నాను. ప్రజా సేవకోసం మొదలైన మాగుంట కుటుంబ రాజకీయ పర్వం, తరాలు మారిన ప్రకాశం జిల్లా ప్రజల సేవకే అంకితమై, ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

అలాగే, 13-05-2024 తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావీయక, ఎంతో సంనయంతో మీరు ప్రజలందరూ సహకరించి, ప్రశాంతంగా పోలింగు జరుగుటకు తోడ్పడినం దుకు మీకు అభినందనలు తెలిపారు. ఎంతో ఓపికతో గంటల తరబడి క్యూల్లో ఉండి ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలందరికి మాగుంట కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం

## ఓటు వేసిన ఓటర్లకు, కాంగ్రెస్, వాపమక్ష నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

## మీడియాతో ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలన్న దేశ ప్రజల కల త్వరలో సాకారం కాబో తుందని కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఎంపి అభ్యర్థి ఈదా సుధా కర్‌రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో ఓటు వేసిన ఓటర్లకు, తన గెలుపు ఆకాంక్షిస్తూ వెంట నడిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, వామపక్ష నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈదా మాట్లాడారు. ఏడు నియో జకవర్గాల్లో తిరిగి ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసిన అసెంబ్లీ అభ్యర్థులకు అలాగే సిపిఐ సిపిఎం అమ్ ఆద్మీ ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయా నియోజకవర్గాల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మండల అధ్యక్షులకు అసెంబ్లీ అభ్యర్థులకు పార్టీ సానుభూతి పరులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తాను చేసిన కార్యక్రమాలన్నీ ప్రజల పక్షాన ఉన్నాయన్నారు. పార్టీ అవసరాలు ప్రజలకు ఎంత అవసరం ఉందో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద అభిమానాన్ని చాలా దగ్గరగా చూశా నన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చీకటి శ్రీనివాసరావు కొండారెడ్డి, తమ్మి శ్రీనివాసరావు, హుస్సేను, జిల్లా అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉందండి మల్లికార్జునరావు, పిసిసి నెంబర్ ఎస్కే రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, ఉంగరాల శ్రీనివాసరావు, జాకప్, బొడ్డు సతీష్, భరత్, గిద్యోను, సుదర్శరవి, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు గెలుపు ఖాయం: దామచర్ల

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ఓటు హక్కు వినియోగించు కున్న ఓటర్లకు ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన ఒంగోలు నియో జకవర్గ ఓటర్లకు అభినందనలు తెలిపారు. ఎండైనా, గంటల తరబడి క్యూలో నిరీక్షించి మరీ ఓటు వేసిన మీ సహనం గొప్పది. ప్రజాస్వామ్య పరిరక్షణకు సైనికుల్లా ఉద్యమించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు దామచర్ల పేర్కొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని వినియోగించుకొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

**అంబేద్కర్ రాజ్యాంగనికి తూట్లు పొడిచిన జగన్ రెడ్డి**

**నాకు అండగా నిలిచి ఎదురోడ్డి పోరాడి విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు నా సెల్యూట్**





దర్శి మేజర్ న్యూస్. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినయోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని,అంబేద్కర్ రాజ్యాగంని జగన్ రెడ్డి నాశనం చేసాడని దర్శి ఎన్.డి.ఎ కుటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నాకు ఓటేసి నాకు అండగా నిలిచి ఎదురొడ్డి పోరాడి మా విజయానికి కృషిచేసిన తెలుగుదేశం జన సేన బిజెపి కూటమి కార్యకర్తలకు నాయకులకు వీర మహిళలకు నాశ్రేయోభిలాషులకు అభిమానులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఓటమి భయం తో వైసిపి దాడులకు తెగబడ్డ ఎదుళెడ్డి పోరాడిన సైని కులుగా నా వెంట నిలబడ్డ తెలుగుదేశం జనసేన పార్టీ క్యాడర్కు నాధన్యవాదాలు నేను మీకు అండగా ఉంటాను మీకు భరోసాగా నిలుస్తాను. మీ కుటుంబ సభ్యురాలుగా మీ ఆపదలో నేనుంటాను అని మాట ఇస్తున్నాను ప్రతి గ్రామంలో వైసిపి వాళ్ళు దాడులకు దిగారు అయినా మన కార్యకర్తలు అదరలేదు బ్రదర్ లేదు మన అధినేత చంద్రబాబు దిశ నిర్దేశంతో నన్ను ఆదరించిన మీ అందరి కృషిని నేను ఎన్నటికీ మర్చిపోను మీకు మరొకసారి చెప్తున్నాను గొట్టిపాటి వారసురాలుగా మాట ఇస్తున్నాను నేను మీకు అండగా ఉంటాను నిన్న దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో మనపార్టీ వారిని ఓటేయకుండా బీసీలపై దాడులు చేసి గాయపరిచి ఏజెంట్లను లాగి పడేశారు నేను అక్కడికి వెళ్లి మన పార్టీ వారికి అండగా నిలబడ్డాను మీ అందరికీ తెలుసు నాపై వైసీపీ వాళ్ళు కత్తితో దాడికి దిగారు దుర్భాషలాడారు మహిళా డాక్టర్లని చూడకుండా పరుష పదజాలం వాడి నన్ను అవమానించారు అయినా నేను ఒక క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అదే విధంగా పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో న్యాయం జరిగే వరకూ అక్కడే కూర్చొని ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేశాను అదేవిధంగా దర్శి పట్టణంలో కురిచేడు రోడ్లో ఓటమి భయంతో ఎన్నికలు ముగిసే సమయంలో వైసీపీ నాయకులు రిగ్గింగుకు ప్రయత్నించడం అడ్డుకున్న మా కార్యకర్తలపై దాడులకు దిగడం ఇలా ఓటమి భయం తో వైసిపి నాయకులు స్వయంగా వైసిపి అభ్యర్థి శివ ప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు మా కార్య కర్తలపై దాడులకు తెగబడ్డారు అయినా మేము క్రమశిక్షణ గల కార్యకర్తలుగా ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్తారని మౌనం వహించాము అయితే పోలీసులు కూడా వారి ఆగడాలను ఆపడంలో విఫల మయ్యారని మా కార్యకర్తలు ఆవేదన చెందారు నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను నేనున్నాను మీకు భరోసాగా ఉంటాను మీకు అండగా ఉంటాను మీ కృషిని మర్చి పోను మరొకసారి ప్రతి ఒక్కరికి నాకు ఓటు వేసి నన్ను ఆదరించి చంద్రబాబు ని ముఖ్యమంత్రిని చేసేందుకు చేసిన కృషిని ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్‌రెడ్డికి, అన్న రాఘవరెడ్డికి దర్శి మాజీ శాసన సభ్యులు పాపారావు కి నగర చైర్మన్ పిచ్చయ్య కి పార్టీ పెద్దలు పమిడి రమేష్ కి నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు బిజెపి నాయకులు వ్యాపారవర్గాలు ముస్లిం మైనార్టీలు బీసీలు ఎస్సీలు ఎస్సీలు నా కాపు సోదరులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గంలోని తెలుగు దేశం జనసేన బిజెపికి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభ్యర్థి డాక్టర్ లక్ష్మిని కలుసుకొని అభినందిం చారు. ఆమె కృషిని కొనియాడారు ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారికి భరోసానిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## హోప్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మం డల కేంద్రంలోని బిటిఐ కళాశా ల ప్రక్క న మంగళవారం హోప్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆ సంస్థ డైరెక్టర్ వి. ఇమ్మానియేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిస్సిజ్యోతి, పాస్టర్ వి. సురేష్, సంఘ సభ్యులు, పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

## 22న యువతకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రూడ్ సెట్ సంస్థలో ఈనెల 22వ తేదీ నుండి పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును అని సంస్థ డైరెక్టర్ పి.ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ శిక్షణకు 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువకులు అర్హులన్నారు. అలాగే రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండవలెను. శిక్షణ కాలంలో శిక్షణతో పాటు వసతి, భోజన సౌకర్యాలు ఉచితంగా కల్పించబడునని తెలియజేశారు. మరిన్ని వివరాలకు, పేర్ల నమోదు కొరకు ఈ నెంబర్‌ను 9492583484 సంప్రదించాలన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- కుందూరు నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా (నాకు) కుందూరు నాగా ర్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేసియున్నాము మమ్ములను గెలిపి ంచేందుకు భారీగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు.

## 20న ఎద్దుల బండలాగుడు పోటీలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ రామాపురం గ్రామంలో శ్రీపట్టాభి సీతారామ ఉత్సవాలు సందర్భంగా ఈనెల 20వ తేది సోమవారం ప్రకాశం, నెల్లూరు, కృష్ణా, గుంటూరు, కడప జిల్లాస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొను విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు అందజేయనున్నట్లు పోటీలో పాల్గొను ఎద్దుల జత యజమానులు ఈ నెల 19వ తేది రాత్రి తొమ్మిది గంటల లోపు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి తమపేర్లు నమోదు చేసుకునగలరని తెలిపారు. వివరాలకు 9666673735, 8499036565, 9611118712 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మండలంలో పోలింగ్ శాతం 82.67 నమోదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని 43 పోలింగ్ కేంద్రాల పరిధిలో 82.67 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 43 పోలింగ్ కేంద్రాలకు సంభందించి మొత్తం 34,259 మంది ఓటర్లకు గాను 28,324 మంది ఓటింగులో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుషులు 17399 మంది కిగాను 14,729 మంది, మహిళలు 16,859 మంది కిగాను 13,595 మంది ఓటింగులో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉన్న పట్టణంలో అలజడలు సృష్టించవద్దు



రేపల్లె,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వైఎస్ఆర్ పార్టీ లో చురుకుగా పాల్గొంటున్న దళిత నాయకులు చిత్రాల ఒబేద్, బి.సి.నాయకులు రాజ్ పాల్ ను ఓడిపోతామనే భయంతో స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దాడి చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో ఎలాంటి అలజడులు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో వైఎస్ఆర్ పార్టీకి అధిక శాతం ఓట్లు వేస్తున్నారనే భయంతో నియోజకవర్గంలోని కావూరు రాంబట్ల వారి పాలెం రేపల్లె పట్టణంలో ఎమ్మెల్యే తన అనుచర ఘనంగాన్ని హత్య కేసులో ముద్దాయిలను వెంటపెట్టుకుని పోలింగ్ బూత్ ల వెంట తిరుగుతూ అలజడలు సృష్టించి పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తిని బెదిరించడం చేతకానితనమని ప్రజాస్వామ్య దేశంలో స్వతంత్రంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో అలజడులను సృష్టించి ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయాలనే దురుద్దేశంతో ఎమ్మెల్యే అసహనాన్ని ప్రదర్శిస్తూ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పై చేయి చేసుకోవటం ఓటమిని అంగీకరించటమేనన్నారు తమ కార్యకర్తలు జోలికి వస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. రాష్ట్రంలో రెండవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని , దీనిని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు విచక్షణారహితంగా వైసీపీ నాయకుల పైన కార్యకర్తల పైన దాడులు చేయటం అవివేకమన్నారు. బీసీ కార్యకర్త అయిన రాజ్ పాల్ కరోనా సమయంలో చేసిన సేవ ఎలాంటిదో తెలుసుకోవాలని సూచించారు. అయినా కరోనా సమయంలో ఇతర రాష్ట్రాల్లో దాక్కున్న ఎమ్మెల్యే అనగానికి ఇక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు తెలియవు అని రాజ్ పాల్ చేసిన సేవను తెలుసుకుంటే మంచిది అన్నారు. కరోనా సమయములో 60 మృతదేహాలకు ఉచితంగా తన స్నేహితులతో కలిసి దహన సంస్కరణలు చేసి, నియోజకవర్గంలో కరోనా బారిన పడిన అనేక మందికి అనేక సేవా కార్యక్రమాలు అందించిన రాజ్ పాల్ ను దూషించి ఒక ఎమ్మెల్యేగా కొనసాగుతూ రౌడీయిజం ప్రదర్శించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కరోనా సమయములో తెలుగుదేశం నాయకులు కనుమరుగయ్యారని ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయకుండా వారి స్వలాభం కోసం, వారి ప్రాణాలను కాపాడుకున్నారే తప్ప కరోనాకి గురైన వారిని పట్టించుకోలేదని, సమాజ సేవ చేయటములో పూర్తి వైఫల్యం చెందారన్నారు. ప్రశాంతంగా ఉన్న రేపల్లెలో రౌడీ షీటర్లతో అలజడి సృష్టించాలని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కుట్ర పన్నుతున్నారని మోపిదేవి ఆందోళన వ్యక్తం చేశారు. నువ్వు రౌడీయిజం చేస్తే సహనం కోల్పోయిన మేము చూస్తూ ఊరుకోమన్నారు. ఇంకొకసారి వైసిపి కార్యకర్తలపై దాడులు జరిగిన నేపథ్యంలో అదే పందాలు వైసీపీ నాయకులు తిరగబడి బుద్ధి చెబుతారన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో యువ నాయకులు మోపిదేవి రాజీవ్, వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణమూర్తి, కట్ట సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, నియోజకవర్గ సర్పంచ్ ల పారం అధ్యక్షులు మండలి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ అధికారుల పికెట్స్






బాపట్ల, మేజర్‌న్యూస్: మే 13న సోమవారం నాడు జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో జిల్లా లో అక్కడక్కడ చెదురుమదురు ఘర్షణలు, వివాదాలు చెలరేగాయి. ఆ ప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసులు వేగంగా స్పందించి ఇరువర్గాలను చెదరగొట్టి శాంతి భద్రతలను పరిరక్షించారు. అయితే ఆ ప్రాంతాలలో మరల ఏటువంటి వివాదాలు, ఘర్షణ లు జరగకుండా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీస్ పికెట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగింది. పికెట్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వివాదాలు చెలరేగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చెయ్యడం జరుగుతుందని, తద్వారా పోలీసు బలగాలు వేగంగా ఆ ప్రాంతంలకు చేరుకుని ప్రారంభ దశలోనే ఘర్షణలను కట్టడి చేసి శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల జరిగిన ఘర్షణలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి పై చర్యలు తీసుకోనున్నమన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసింది కనుక జిల్లాలోని ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని, ఎవరు కూడా వివాదాల జోలికి, ఘర్షణలకు వెళ్ళరాదని, ఒకరికొకరు సోదరభావంతో మెలగాలని ఎస్పీ తెలిపారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉంటే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**-జనసేన నేత అనురాధ**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వేమూరు నియోజకవర్గ పరిధిలో ని 89 గ్రామాలకు చెందిన ఓటరు మహాశయులు,మహిళా మణులు ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పోలింగ్ బూతులలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీ సాధించటానికి కృషిచేసిన తెలుగు దేశంపార్టీ,జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు, అభిమానులకు జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాద ములు తెలియజేయుచున్నానన్నారు. ఎన్నికల సందర్భంగా విశేషమైన కృషిచేసిన ఏజెంట్లకు, కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేసే యుచున్నామని ఆమె పేర్కొన్నారు. వేమూరు నియోజకవర్గంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసిన నక్కా ఆనందబాబు,ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ల విజయం తథ్యమని నిన్నటి రోజున జరిగిన ఎన్నికల సరళిలో ప్రజలు చూపిన చొరవ ఎంతైనా అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన దరిమిల ఎన్నికల సందర్భంగా మూడు పార్టీలు కలసి ఉమ్మడిగా చేసిన వాగ్దానాలు, హామీలను, కార్యకర్తల కు ఇచ్చిన భరోసాను తప్పక నెరవేరుస్తామని ఈ సం దర్భంగా అనురాధ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ, జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులందరికీ కూడా సవినయంగా విజ్ఞప్తి చేస్తూ,చెప్పిన మాటకి కట్టుబడి ఒక కమిట్మెంట్తో మీ అందరికీ ఆద ర్శంగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నామన్నారు. వేసవి ఎండను లెక్కచేయకుండా, జడివానకు వెరవకుండా,డబ్బులకు ఆశపడకుండా,బెదిరింపులకు భయపడకుండా, తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా,అన్ని విధాలా నీతి,నిజాయితీతో పోరాడిన కార్యకర్తలకు, నాయకులకు, ఉదయం 6 గంటల నుంచి ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన మహిళామ తల్లులకు, ఓటింగ్ లో పాల్గొన్న అన్నదమ్ములకు సెల్యూట్ చేస్తూ,మీ అందరికీ అండగా కూటమి నాయకులు నిలుస్తారని ఆమె హామీ ఇస్తూ,మరొక పర్యాయం ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. ఆల్మట్టి ఆనకట్ట ఏ నదిపై ఉంది?**
1) గోదావరి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**2. నాసిక్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

**3. సాంబార్ సరస్సు రాజస్థాన్‌లోని ఏ పట్టణానికి దగ్గరలో ఉంది?**
1) భరత్‌పూర్ 2) జైపూర్
3) జోథ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

**4. భారతదేశంలోని అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) ఆంధ్రప్రదేశ్ 2) అస్సాం
3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా

**5. ఇండియా, బంగ్లాదేశ్‌లలో ప్రవహించే నది?**
1) గోదావరి 2) గంగా
3) మహానది 4) బ్రహ్మపుత్ర

**6. కృష్ణానది పుట్టుక?**
1) నాసిక్ 2) గంగోత్రి
3) మహాబలేశ్వర్ 4) మహాబలిపురం

**7. ఏ నది పశ్చిమం వైపు ప్రవహిస్తూ అరేబియా సముద్రంలో కలుస్తుంది?**
1) గంగ 2) నర్మద
3) మహానది 4) గోదావరి

**8. దాల్ సరస్సు ఉన్న ప్రాంతం?**
1) ఉత్తరాఖండ్ 2) పశ్చిమబెంగాల్
3) జమ్మూ&కాశ్మీర్ 4) అరుణాచల్‌ప్రదేశ్

**9. ఈ క్రింది వానిలో ఏ నది అమర్ కంటక్ నుండి మొదలవుతుంది?**
1) దామోదర్ నది 2) నర్మద నది
3) మహానది 4) తపతి

**10. గాంధీసాగర్ డామ్ క్రింది వానిలో దేనిలో భాగం?**
1) చంబల్ ప్రాజెక్టు 2) కోసి ప్రాజెక్టు
3) దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు
4) భాక్రానంగల్ ప్రాజెక్టు

**11. సూరత్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1) యమున 2) తపతి
3) గోదావరి 4) మహానది

**12. సముద్ర తీరప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం**
1) గుజరాత్ 2) కేరళ
3) ఒడిశా 4) మహారాష్ట్ర

**13. దక్షిణ భారతదేశంలో అత్యంత పొడవైన నది?**
1) కృష్ణా 2) పెన్నా
3) గోదావరి 4) మంజీర

**14. స్వర్ణముఖి దేనికి ఉపనది?**
1) నాగావళి 2) కృష్ణా
3) గోదావరి 4) వేదవతి

**15. జోగ్ జలపాతం ఉన్న రాష్ట్రం?**
1) కర్ణాటక 2) ఒడిశా
3) కేరళ 4) సిక్కిం

**16. తుంగభద్ర బహుళార్ధ సాధక ప్రాజెక్టులో ఏ రెండు రాష్ట్రాల భాగస్వామ్యం ఉంది?**
1) ఆంధ్రప్రదేశ్-మధ్యప్రదేశ్
2) ఒడిశా-ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్-కర్ణాటక
4) తమిళనాడు-ఆంధ్రప్రదేశ్

**17. రాజస్థాన్‌లోని సాంబార్ సరస్సు దేనికి ఉదాహరణ?**
1) మేటియోరిక్ సరస్సు 2) బోల్సన్
3) బ్లో అవుట్ 4) గ్రెల్సన్

**18. భారతదేశంలో అతి పెద్ద మంచినీటి సరస్సు?**
1) పులికాట్ 2) ఉలార్
3) కొల్లేరు 4) వెంబానాడ్


**19. తూర్పు నుండి పడమర వైపు ప్రవహించు నది?**
1) తపతి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**20. చిత్రావతి నది దేనికి ఉపనది?**
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) మహానది

**21. మధ్యప్రదేశ్‌లోని పన్నా నేషనల్ పార్కు గుండా ప్రవహించే నది?**
1) నర్మద 2) తపతి
3) కెన్ 4) సట్లెజ్

**22. ఈ క్రింది నదులలో హిమాలయాల కన్నా ప్రాచీనమైనది ఏది?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) కోసి

**23. ఏ రాష్ట్రంలో కావేరి అత్యంత పొడవైన నది?**
1) కేరళ 2) తమిళనాడు
3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్



## సరస్సు అడుగున ఉన్న గాలి బుడగ పైకి లేచినపుడు ఏమవుతుంది....?

**24. బ్రహ్మపుత్ర నదిని క్రింది వాటిలో ఏ పేరుతో పిలుస్తారు?**
1) అతి పెద్ద నది 2) చిన్న నది
3) అస్సాం దు:ఖదాయని 4) తూర్పునది

**25. ఇండియాలో అత్యంత పొడవైన నది?**
1) కోసి నది 2) అలకనంద నది
3) యమునా నది 4) గంగానది

**26. ఈ క్రింది వానిలో లాగూన్ (సరస్సు) కానిది?**
1) అష్టముడి సరస్సు 2) చిలుక సరస్సు
3) పెరియార్ 4) పులికాట్

**27. ప్రపంచ ప్రసిద్ధి చిల్కా సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) పశ్చిమబెంగాల్ 2) రాజస్థాన్
3) కేరళ 4) ఒడిశా

**28. సరస్సు అడుగున ఉన్న గాలిబుడగ పైకి లేచినపుడు?**
1) దాని పరిమాణం పెరుగును
2) దాని పరిమాణం తగ్గును
3) అదే పరిమాణం ఉంటుంది.
4) గిన్నె వలె పలుచన అయిపోతుంది

**29. గంగానది పొడవు దాదాపు ఎన్ని కిలోమీటర్లు?**
1) 2710 కి.మీ. 2) 2610 కి.మీ.
3) 2410 కి.మీ. 4) 2510 కి.మీ.

**30. ఈ క్రింది నదులలో దేనిని బంగ్లాదేశ్‌లో 'పద్మ' అని పిలుస్తారు?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) మెకాంగ్ 4) హుగ్లీ

**31. ఈ క్రింది వానిలో ఏ నది పశ్చిమ కనుమలలో ఉద్భవించలేదు?**
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

**32. ఈ క్రింది నాలుగు నదులలో పొడవులో చిన్నది ఏది?**
1) గంగ 2) సింధు
3) వోల్గా 4) హుయాంగ్‌హూ

**33. ఈ క్రింది వాటిలో సరిగా జతపరచనది ఏది?**
1) కాన్పూర్-గంగ 2) ఢిల్లీ-యమున
3) లక్నో-బేట్వా 4) జబల్పూర్-నర్మద

**34. క్రింది నదులలో ఎక్కడ పొడవైనది?**
1) బ్రహ్మపుత్ర 2) గంగా
3) గోదావరి 4) నర్మద

**35. ఆరావళిలో ఆవిర్భవించి కాంబె గల్ఫ్‌లోనికి ప్రవహించు నది?**
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతీ 4) సాహిబి

**36. గోదావరి-మహానది మధ్య ఉన్న ప్రాంతానికి పేరు?**
1) కోస్తా ఆంధ్ర 2) కళింగ
3) త్రిలింగ 4) రాయలసీమ

**37. కటక్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1) మహానది 2) తపతి
3) కావేరి 4) నర్మద

**38. ఒడిశాలోని చిల్కా సరస్సుకు సంబంధించి వాస్తవం కానిది ఈ క్రింది వానిలో ఏది?**
1) అది ఉప్పునీటి సరస్సు
2) అది మంచినీటి సరస్సు
3) అది కుర్దా, గంజాం, పూరీ జిల్లాల్లో విస్తరించి ఉంది
4) అది 1200 చ.కి.మీ.లలో విస్తరించి ఉంది

**39. ఇండియాలో అతి పెద్ద నది?**
1) బ్రహ్మపుత్ర 2) గంగ
3) యమున 4) కావేరి

**40. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) జీలం 2) సట్లెజ్
3) గోమతి 4) అల్కానంద

**41. 'పోంగ్ డ్యామ్' ఏ నదిపై నిర్మించబడింది?**
1) బియాస్ 2) సట్లెజ్
3) రావి 4) జీలం

**42. ఈ క్రింది వానిలో సరిగా జత కుదిరింది ఏది?**
1) సర్దార్ సరోవర్-చంబల్
2) జుద్రా సరోవర్-తపతి
3) కోయనా-శరావతి
4) నారాయణపూర్-కృష్ణ

**43. హిమాలయ సమూహానికి చెందని నది?**
1) ఇండస్ (సింధు) 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) కృష్ణా

**44. కోల్‌కత్తా ఏ నది ఒడ్డున ఉంది?**
1) హుగ్లీ 2) గంగ
3) గోమతి 4) సరయు

**45. బ్రహ్మపుత్ర నది ఎక్కువగా ఏ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?**
1) పశ్చిమబెంగాల్ 2) బీహార్
3) ఉత్తరప్రదేశ్ 4) అస్సాం

**46. సాత్పూరా పర్వత పంక్తులు ఏ నదుల మధ్య ఉన్నాయి?**
1) నర్మద మరియు తపతి
2) నర్మద మరియు మాహి
3) నర్మద మరియు సోన్
4) తాపి మరియు గోదావరి

**47. భారతదేశంలోని ఈ క్రింది నదులలో దేనికి డెల్టా లేదు?**
1) కావేరి 2) మహానది
3) నర్మద 4) గోదావరి

**48. వెంబానడ్ మరియు లోకతక్ సరస్సులున్న రాష్ట్రాలు?**
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా 4) ఒడిశా, రాజస్థాన్

**49. క్రింది వానిని జతపరుచుము**

| పొర సరిహద్దు | ఏయే పొరల మధ్య |
|---|---|
| 1. ట్రోపో పాస్ | ఎ. థర్మోస్ఫియర్ - ఎక్సోస్ఫియర్ |
| 2. స్ట్రాటో పాస్ | బి. మీసో స్ఫియర్ - థర్మోస్ఫియర్ |
| 3. మీసో పాస్ | సి. స్ట్రాటో స్ఫియర్ - మీసో స్ఫియర్ |
| 4. థర్మోపాస్ | డి. ట్రోపో స్ఫియర్ - స్ట్రాటోస్ఫియర్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**50. వాతావరణం అధ్యయనాన్ని ఏమని పిలుస్తారు?**
1. క్లైమెటాలజీ 2. వెదరాలజీ
3. మెటియోరాలజీ 4. సిస్మాలజీ

**51. స్ట్రాటో ఆవరణము పైన భాగములో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరగటానికి గల కారణము గుర్తించండి.**
1. ఉష్ణోగ్రత క్షీణత క్రమము వలన
2. వేడి గాలిని ఊర్ధ్వముఖంగా బదిలీ చేసే వహన ప్రక్రియ
3. ఓజోన్ వాయువు అతి నీలలోహిత కిరణాలను గ్రహించండి.
4. వాతావరణము ఓజోన్ పొరను వాయువు గ్రహించచేయలేకపోవడం.

సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.2 | 4.4 | 5.4 |
| 6.3 | 7.2 | 8.3 | 9.2 | 10.1 |
| 11.2 | 12.1 | 13.3 | 14.1 | 15.1 |
| 16.3 | 17.2 | 18.2 | 19.1 | 20.1 |
| 21.3 | 22.2 | 23.2 | 24.3 | 25.4 |
| 26.3 | 27.4 | 28.1 | 29.4 | 30.1 |
| 31.4 | 32.1 | 33.3 | 34.1 | 35.3 |
| 36.2 | 37.1 | 38.2 | 39.2 | 40.1 |
| 41.1 | 42.4 | 43.4 | 44.1 | 45.4 |
| 46.1 | 47.3 | 48.2 | | |
| 49.2 | 50.3 | 51.3 | | |

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.


కృతజ్ఞతాభివందనములు
నాపై నమ్మకంతో అద్దంకి నియోజకవర్గ
అభివృద్ధికి, ప్రజల అభ్యున్నతికి
మీ అమూల్యమైన సమయాన్ని,
వ్యయప్రయాసలను వెచ్చించి
సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి సైకిల్ గుర్తుపై
తమ అమూల్యమైన ఓటు వేసిన అద్దంకి
నియోజకవర్గ ప్రజలకు, టిడిపి, జనసేన, బిజెపి
నాయకులలకు, కార్యకర్తలకు, గొట్టిపాటి
కుటుంబ అభిమానులకు, మిత్రలకు,
శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక
కృతజ్ఞతాభివందనలములు
మీ
గొట్టిపాటి రవికుమార్
ఎమ్మెల్యే, అద్దంకి